అందరి సహకారంతోనే 'కోట' బోనాలు విజయవంతం


ఈ.శ్రీనివాసరాజును సన్మానిస్తున్న సంఘం నాయకులు

గోల్కొండ: అందరి సహకారంతోనే గోల్కొండ కోట బోనాలను విజయవంతంగా నిర్వహించడం సాధ్యమైందని గోల్కొండ కోట శ్రీ జగదాంభిక మహంకాళి అమ్మవారి విశ్రాంత కార్యానిర్వహణాధికారి ఈ.శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం గోల్కొండ కోటపై కొలువుదీరి ఉన్న అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆయనను అమ్మవారి వృత్తి పని సంఘం ఆధ్వర్యంలో ఈవో దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల నిర్వహణలో వృత్తిపని వారిది కీలక పాత్ర అని ఆయన అన్నారు. వృత్తిపని వారి సేవలను తమ శాఖవారు గుర్తించారని అందువల్లే వారికి గుర్తింపు కార్డులతో పాటు ప్రతియేటా బోనాల సందర్భంగా గౌరవ భత్యం ఇస్తున్నామన్నారు. వృత్తిపని వారికి గుర్తింపు తేవడంలో వృత్తిపని వారి సంఘం మాజీ అధ్యక్షులు బి.సాయిబాబాచారి చేసిన కృషికి వెలకట్టలేమని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా కోట బోనాలకు వచ్చే భక్తుల సంఖ్య ప్రతియేటా పెరుగుతుందని ఆయన అన్నారు. బోనాల సందర్భంగా అమ్మవారి హుండీ ఆదాయం కూడా పెరిగిందన్నారు. దేవాదాయ శాఖ అధికారుల సూచనలతో అమ్మవారి అమ్మవారి హుండీ ఆదాయాన్ని బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తిపని సంఘం అధ్యక్షులు శివశంకర్, మాజీ అధ్యక్షులు బొమ్మల సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి, నాగన్న, ఆర్.నర్సింగ్‌రావు, ఆర్.సర్వేష్, కె.లీలావతి, శ్రీను, మహేష్, మహంకాళి ఆలయ పూజారి బి. సురేష్‌చారి తదితరులున్నారు.

ఉద్యమంలా స్వచ్ఛభారత్

సుల్తాన్‌బజార్: భారత జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ భారత్ అభియాన్, స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే కార్యక్రమాన్ని జాంబాగ్ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ హాజరై స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా వీధులను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం దేశంలో ఓ ఉద్యమంలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుష్బుగుప్తా, అమర్‌సింగ్, రామకృష్ణ, జగపతి, అర్జున్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం


కార్యవర్గ ప్రతినిధులతో మహ్మద్ ఖాజా తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ మేరకు బుధవారం జరిగిన అసోసియేషన్ వార్షిక కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మహ్మద్ ఖాజా పాషా, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ నసిరుద్దీన్, కార్యదర్శిగా జి.రాజ్‌రెడ్డి, కోశాధికారిగా షాహిన్‌బేగంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహ్మద్‌ఖాజా పాషా మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



లంగర్‌హౌస్: ఆర్టీసి బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.... ఈనెల ఒకటవ తేదీన రాత్రి సుమారు 55 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి రోడ్డు దాటుతుండగా అటుగా వచ్చిన మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతన్ని ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలకు గురైన అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. అతని వివరాల కోసం ప్రయత్నించినా ప్రయోజనం లేకుండాపోయింది. ఎవరైనా మృతుని వివరాలు తెలిస్తే లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగలరని పోలీసులు తెలిపారు.


బాపు విగ్రహం వద్ద మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి


సర్వమత ప్రార్థనల్లో డిప్యూటీ ఈవో తదితరులు


వీహెచ్, నిరంజన్‌లతో కలిసి బాపు విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు

మహాత్ముని మార్గాలు అనుసరణీయం


బాపూజీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం నియోజకవర్గాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు బాపు చిత్రపటాల వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అలాగే లంగర్‌హౌస్‌లోని బాపు ధ్యాన మందిరం, బాపూజీ విగ్రహ ప్రాంతాలను రంగురంగుల పూలతో అందంగా ముస్తాబు చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, మేయర్ విజయలక్ష్మిలు బాపూ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించారు. పీసీసీ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్‌రావు, వి.హనుమంతరావులో స్థానిక నాయకులు నివాళ్లు అర్పించారు. బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ బాపు సమాధి వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి అసాంఘిక సంఘటనలు చోటుచేసుకోకుండా డీసీపి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఏసీపా సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

– చార్మినార్, మెహిదీపట్నం, అబిడ్స్


బాపు సమాధి వద్ద డాక్టర్ లక్ష్మణ్, ఉదయ్‌కుమార్ తదితరులు


నివాళులర్పిస్తున్న టీఎన్జీఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని


గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో..


నివాళులర్పిస్తున్న కేఆర్.రాజ్‌కుమార్ తదితరులు


మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ ఆందోళన


పార్కులో నిరసన తెలియస్తున్న వాకర్స్

నాంపల్లి : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. పబ్లిక్ గార్డెన్స్‌పై వివక్ష, నిర్లక్ష్యం తగదని ఆందోళన చేశారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా ఉద్యానవ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, పార్కు సుందరీకరణ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. నగరంలోని అన్ని పార్కులకు నిధులను విడుదల చేసి అభివృద్ధి చేస్తుంటే నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌ను విస్మరించారని విమర్శించారు. పబ్లిక్‌గార్డెన్స్‌కు వెంటనే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే ప్రస్తుతం కాలుష్య కాసారంగా మార్చేశారని, ప్రైవేట్ వాహనాలను ఇష్టానుసారం లోనికి అనుమతి ఇస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పబ్లిక్‌గార్డెన్స్‌ను అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


లంగర్ హౌజ్‌టిపుఖాన్ బ్రిడ్జి సమీపంలోని మధు పార్కు రిడ్జ్ అపార్టుమెంట్‌లో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మల ఒక దగ్గర పేర్చి ఆడిపాడారు. అనంతరం అపార్ట్‌మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిన్నకొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

- లంగర్‌హౌజ్

నియామకం

జియాగూడ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఏ డిపార్ట్‌మెంట్ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా వైస్ చైర్మన్‌గా వి.శశికాంత్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నాంపల్లి గాంధీభవన్‌లో టీపీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టీఏ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శశికాంతరావు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సగౌరవంగా నిర్వహిస్తానన్నారు. అలాగే కార్వాన్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్ అలీ, మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ టి.నర్సింగ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

దబీర్‌పురా: రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మీర్‌చౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాకుత్‌పురా ప్రాంతానికి చెందిన ఎం.ఎ.షఫీ (54), తలాబ్‌కట్టా అమన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఖాజా ఖాన్ (45)లు యకుత్‌పురా పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. అనంతరం ఈ బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై విశ్వసనీయమైన సమాచారం అందుకున్న మీర్‌చౌక్ పోలీసులు దాడులు నిర్వహించి ఎం.ఎ.షఫీ, ఖాజాఖాన్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 4 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సివిల్ సప్లాయి అధికారులకు అప్పగించారు.

బతుకమ్మ వేడుకలు


బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, టీచర్లు



అబిడ్స్ : బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. బుధవారం ఆగాపురాలోని గౌతమ్‌మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షమీలారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటే విధంగా బతుకమ్మ సంబరాలు దోహదపడుతాయన్నారు. తెలంగాణ మహిళాలోకానికి అతిపెద్ద పండుగ బతుకమ్మ వేడుకలని ఆమె అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులు తెలుగు సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలు కలిగే విధంగా బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగల సంబరాలు చేపడుతామన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమావాస్య పూజలు.. అన్నదానం


అన్నదానం చేస్తున్న రావుల శ్రీనివాస్‌రావు

జియాగూడ: సంజయ్‌నగర్ శ్రీ నల్లపోచమ్మ, తుల్జాభవాని ఉమ్మడి దేవాలయాల్లో అమావాస్య పూజలు, మహా అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ ప్రతినిధి రావుల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు బుధవారం ఉమ్మడి దేవాలయాలలో అమ్మవార్లకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అఖండ హారతి, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌలిపురాలో...

గౌలిపురా: పితృ అమావాస్యను పురస్కరించుకొని గౌలిపురా బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం వాసవి అన్నపూర్ణ సేవా సంస్థ లాల్ దర్వాజా గౌలిపురా ఆధ్వర్యంలో పరమశివునికి విశేష పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఛత్రినాక పాత పోలీస్‌స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్యాక పరమేశ్వరి ట్రస్టు చైర్మన్ చీల రాములు గుప్తా, సంస్థ అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీధర మల్లికార్జున్ గుప్తా, కోశాధికారి ఇరుకుల్ల భిక్షపతి గుప్తా, జాయింట్ సెక్రటరీస్ కొల్యూరి నర్సింహులు గుప్తా, బెజుగం చంద్రమోహన్ గుప్తా, సభ్యులు పాల్గొన్నారు.


పరమశివునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మహాత్మున్ని గౌరవించని వారికి పార్టీలో స్థానం ఇవ్వొద్దు

లంగర్‌హౌస్: జాతిపిత మహాత్మా గాంధీకి గౌరవం ఇవ్వని వారికి పార్టీ టికెట్టు ఇవ్వకూడదని మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు అన్నారు. లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో గాంధీజీకి నివాళ్లు అర్పించడానికి వచ్చిన ఆయన అక్కడ స్థానికంగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కోసం ఆరా తీశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ మొహమ్మద్ అల్‌హజ్రీ ఇప్పటి వరకు బాపూఘాట్ పరిసరాలకు కూడా రాలేదని స్థానికులు తెలిపారు. దీంతో హనుమంతరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాసేవకే జీవితం అంకితం



అబిడ్స్: ప్రజాసేవకే జీవితం అంకితమని ఆర్టీఏ యాక్టివిటీస్ అజిత్ హిందుజ పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ జీవితాంతం సేవా దృక్పథం ప్రదర్శిస్తానని ఆయన అన్నారు. బుధవారం గోషామహల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పప్పు మాత్రే, ఆర్ఎస్ఎస్ నాయకులు ఆధిత్య సిరాసత్, ఆయూష్ సింగ్‌లు ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజిత్ హిందుజ మాట్లాడుతూ.... నగరంలోనే కాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యం

నాంపల్లి: భర్తతో గొడవపడిన ఓ గృహిణి అదృశ్యమైన ఈ సంఘటన హబీబ్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అఫ్జల్‌సాగర్‌లో నివాసం ఉండే ఎస్.క్రిష్ణ, శ్యామల (36) ఇద్దరూ భార్యాభర్తలు. సెప్టెంబరు 25న ఇంట్లో ఇరువురు గొడవ పడ్డారు. దీంతో బయటకు వెళ్లిన భార్య ఎస్.శ్యామల తిరిగి ఇంటికి రాలేదు. భార్య కోసం భర్త అన్ని చోట్లా వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఒంటిపై గులాబి రంగు చీర, లేత నీలం రంగు బ్లౌజ్ ధరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కుల, మతాలకు సంబంధం లేకుండా అండగా ఉంటా

• కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్


చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: అర్హులైన నిరుపేదలకు శస్త్ర చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో పలు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లీస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు కులమతాలు, వర్గాలతో సంబంధం లేకుండా వారికి అండగా ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద వర్గాల కోసమే ప్రవేశపెట్టబడ్డాయని వీటిని నిరుపేదలకు అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఆసరా పథకం ద్వారా పింఛన్లు ఇప్పించడం జరిగిందని దీన్ని వల్ల వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెల పింఛన్ వస్తుంతదన్నారు. ఎంతోమంది నిరుపేదలకు తాను డబుల్ బెడ్‌రూమ్‌లు ఇప్పించడం జరిగిందన్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న నిరుపేదలందరికీ తాము అండగా ఉంటున్నామన్నారు. పేదల హక్కుల సాధనకు తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట సయ్యద్ రఫత్‌హుస్సేన్ తదితరులున్నారు.